హైదరాబాద్ : గచ్చిబౌలి ఔట్‌లెట్ విజయవంతమైన తర్వాత సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ తమ 139వ షోరూమ్‌ను తాజాగా పంజాగుట్టలో ఏర్పాటు చేసింది. దీన్ని శనివారం ఎమ్మెల్యే దానం నాగేందర్, నటి సంయుక్త లాంఛనంగా ప్రారంభించారు.

3030 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో వజ్రాలు, టెంపుల్, యాంటిక్ ఆభరణాలు, ఎల్లో గోల్డ్ సహా ఆకట్టుకునే ఆభరణాల శ్రేణి అందుబాటులో ఉంటాయని సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండి, సిఇఒ సువంకర్ సేన్ తెలిపారు. హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు విస్తరించడానికి సంతోషిస్తున్నామన్నారు.

IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- III ADDL. METROPOLITAN MAGISTRATE
AT: LB NAGAR, RANGA REDDY DISTRICT
OS NO. 303 / 2023

Between:
1. Karpamula Devender, S/o.Late K.Sudershan Aged about 57 Yrs, Occ.: Private Employee, R/o.H.No.11-11-386, Road No.6, Near Pragathi School, Sowbhagyapuram colony, Saroornagar, Ranga Reddy District
2. Karpamula Sreekant, S/o.Late K.Sudershan Aged about 55 Yrs, Occ.: Private Employee, R/o.H.No.11-11-386, Road No.6, Near Pragathi School, Sowbhagyapuram colony, Saroornagar, Ranga Reddy District
3. Karpamula Ravikant, S/o.Late K.Sudershan Aged about 52 Yrs, Occ.:Business, R/o. H.No.11-11-386, Road No.6, Near Pragathi School, Sowbhagyapuram colony, Saroor nagar, Ranga Reddy District
4. Gubba Uma, W/o.Gubba Praveen Kumar D/o.Late K Sudershan, Aged about 59 Yrs, Occ.:Housewife, R/o.H.No.5-8-21to23 Flat No.203, FS Lane Agha Apartments, Near Surya Hospitals, Abids, Nampally, Hyderabad.
...Plaintiffs

AND

1. The Thasildar, Sarrornagar Revenue Mandal Ranga Reddy District at Sarrornagar
2. All concerned
...Defendants

NOTICE

That the above mentioned plaintiffs filed the above suit for declaration to declare them as Legal heirs of deceased Smt.K Rajeswaramma, W/o.Late K Sudershan who died intestate on 03-02- 2013 against you and another and the said suit is posted to 05-06-2023 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble Court III AJCJ-cum-III Addl. Metropolitan Magistrate, at LB Nagar, Ranga Reddy District on 05-06-2023 at 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE OF "A" PROPERTY

All that part and parcel of residential House No.11-145/B part to an extent of 166.6 Sq.yards, situated at Sowbhagyapuram, Saroornagar Manda, L B Nagar Municipality, Ranga Reddy District and bounded by: **North:** Plot No.53 part **South:** Part of H.No.11-145/B, Plot No.54 **East:** 30' wide road **West:** Part of Plot No.46

SCHEDULE OF "B" PROPERTY

All that part and parcel of Plot No.8, admeasuring 483 Sq.yards, in Sy.Nos.176 & 177, situated at Hayathnagar Village and Mandal, Ranga Reddy District and bounded by: **North:** 20' wide road **South:** Sy.No.177 **East:** 20' wide road **West:** Plot No.7

(By order of the Court)
D Anand Babu, G Sreenivas Reddy
P Surender Reddy, Katipalli Harish
Advocates
(Counsel for Plaintifs)



ప్రజలతో మమేకమవుదాం..

- పల్లె నుంచి పట్టణం దాకా దశాబ్ది ఉత్సవాలు...
- ఉన్నత స్థాయి సమీక్షలో సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో జూన్ 2 నుంచి మూడు వారాలపాటు వివిధ రూపాల్లో ప్రజలతో మమేకం కావాలని సిఎం కెసిఆర్ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పిలుపునిచ్చారు. ప్రారంభ వేడుకలను రాష్ట్ర సచివాలయంలో ఘనంగా నిర్వహించాలనీ, సంబంధిత ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, కార్యాచరణ, సంబంధిత అంశాలపై శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సిఎం అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేండ్ల రాష్ట్ర ప్రగతిని చాటుతూ పల్లె నుంచి పట్టణం దాకా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఒకనాడు అనేక అవమానాలకు, అపోహలకు గురైన తెలంగాణ నేడు అద్భుతంగా వెలుగొందుతున్నదని తెలిపారు. అనేక రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని వివరించారు. ఈ క్రమంలో వ్యవసాయం, సంక్షేమం, సాగు, తాగునీరు, విద్య, వైద్యంతోపాటు ప్రతీ రంగంలో సాధించిన అభివృద్ధిని ప్రసార మాధ్యమాల ద్వారా జనానికి చేరవేయాలని ఆదేశించారు. ఆటపాటల ద్వారా పండుగ వాతావరణంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రారంభ వేడుకల కోసం సచివాలయంలో స్టేజీ ఏర్పాటు, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ జెండాను ఎగరేయటం, పార్కింగ్ సౌకర్యం, అతిథులకు తేనీటి విందు తదితరాంశాలపై ఆయన ఉన్నతాధికారులతో చర్చించారు. వారికి పలు ఆదేశాలను జారీ చేశారు. సమీక్షా సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, సీఎం ప్రధాన సలహాదారు సోమేశ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి హరికృష్ణకు పితృవియోగం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తండ్రి మామిడి సుదర్శన్ (86) శనివారం ఉదయం శాయంపేటలో మరణించారు.

ఆయన రెండేండ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వరంగల్ ఆయుర్వేద కళాశాల నుంచి పట్టా పుచ్చుకున్న ఆయన ప్రజలకు విస్తృత వైద్య సేవలందించారు. సాహిత్య విశ్లేషకుడిగా, రాజకీయ సమీక్షకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన పెద్ద కుమారుడైన హరికృష్ణ ప్రస్తుతం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడిగా పని చేస్తున్నారు.

ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే బిసి భజన

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే బిసి భజన చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలను మాయ చేసేందుకే మంత్రివర్గ ఉపసంఘాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను గద్దెదించాలని పిలుపునిచ్చారు. పోడు భూముల సమస్యలు, ధరణి పోర్టల్, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ, అక్రమ లే అవుట్లు, ప్లాట్లు, గ్రామ కంఠం భూముల క్రమబద్ధీకరణకు వేసిన మంత్రివర్గ ఉపసంఘాలు సిఫారసులను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆదివాసీ, గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రెవిన్యూ అధికారుల తప్పిదాల వల్ల ధరణి పోర్టల్‌లో లక్షలాది ఎకరాల పేదల అసైన్ భూములు నిషేధిత జాబితాలో నమోదయ్యాయని ఆరోపించారు. ఆ జాబితాలో ఉన్న లక్షల ఎకరాల అసైన్డ్ భూములను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. భూ రికార్డుల నమోదులో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకు అనువైన మాడ్యూల్‌ను త్వరగా అందుబాటులోకి తేవటంలో హరీష్ రావు మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సులు బుట్ట దాఖలయ్యాయని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో రైతులది దీనస్థితి

- మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లతో రైతులు దీనస్థితిలో కొట్టుమిట్టాడారని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని భాషాయిగూడెం, తిమ్మాయిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సర్పంచ్ ఏల లతాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటయ్యాకే రైతులకు 24 గంటలు కరెంటు, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, రైతు పండించిన ధాన్యం ఒక్క గింజ లేకుండా కెసిఆర్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మారిందని, సిఎం కెసిఆర్ రైతుకు విలువ పెంచారని తెలిపారు. సంక్షేమంలో, అభివృద్ధిలో సిద్దిపేట నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. అకాల వర్షాలు, వడగండ్ల వానతో చేతికొచ్చే పంట నష్టపోతున్నదని, వానాకాలం పంట నెల ముందుకు జరపాలని రైతులకు సూచించారు. ఇక్కడ పండించిన వడ్లను ఐదు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. యాసంగిలో వరికి తెగులు వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్న దృష్ట్యా రసాయనిక ఎరువులు తగ్గించి పంట మార్పిడి చేస్తే ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.



TANVI FOODS (INDIA) LIMITED
Regd Off: Flat No.101, Alekhya Homes Temple Tree, Raghavendra Colony, Kondapur, Hyderabad, Telangana, 500084. CIN: L15433TG2007PLC053406, Website : https://tanvifoods.com / Email ID : investors@tanvifoods.com
Contact : 040-2932 2233.

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) **బుధవారం, 14 జూన్, 2023న ఉ.11.00గం.లకు** ఫ్లాట్ నెం.101, ఆలేఖ్య హోమ్స్ టెంపుల్ ట్రీ, రాఘవేంద్రకాలనీ, కొండాపూర్, హైదరాబాద్-500084 తెలంగాణ వద్ద నిర్వహించబడును. సదరు ఇజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనాలను డిపాజిటలతో వారి ఇమెయిల్ ఐడిలను
నమోదుచేసిన కంపెనీ సభ్యులకు ఎలక్ట్రానికల్లీ మరియు ఇతరు సభ్యులకు వారి నమోదిత చిరునామాలకు భౌతిక రూపంలో పంపబడినవి. ఇజిఎం నోటీసు యొక్క డిస్పాచ్/ఇ-మెయిల్ ట్రాన్స్‌మిషన్ 19 జూన్, 2023న పూర్తి అయినది. నోటీసు పేర్కొన్న ఇతర పత్రాలతోసహా పైనోటీసు యొక్క కాపీలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ (https://tanvifoods.com)లో మరియు తనిఖీ నిమిత్తం కార్యాలయపు పనివేళల్లో కంపెనీ రిజిష్టర్డు ఆఫీసులో అందుబాటులో ఉంటాయి.
సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 నియమాలు మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రూల్స్, 2015లోని రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఈ ఇజిఎం వద్ద వ్యాపార లావాదేవీల అన్ని అంశాలకు సంబంధించి కంపెనీ దీని సభ్యులకు ఇ-ఓటింగ్ వసతిని కల్పిస్తున్నది. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌చే సదరు వ్యాపార లావాదేవీలను సభ్యులు నిర్వహించుకోవచ్చు. ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు అధీకృత ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీసర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ వారినికంపెనీ నియమించింది.
రిమోట్ ఇ-ఓటింగ్ వసతి ఆదివారం, 11 జూన్, 2023న ఉ.09.00గం.లకు ప్రారంభమగును మరియు మంగళవారం, 13 జూన్, 2023న సా.5.00గం.లకు (రెండు రోజులతోకలిపి) ముగియును మరియు ఆ తర్వాత అందుబాటులో ఉ ండదు. సదరు లేదీ& సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు దానితరువాత ఓటింగ్‌కు ఇ-ఓటింగ్ మోడ్యుల్ డిసబుల్ చేయబడును. ఈ వ్యవధి సమయంలో, కటాఫ్ తేది అనగా బుధవారం, 07 జూన్, 2023 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదాడిపాజిటరీలచే నిర్వహించబడుతున్న బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డు కాబడినవ్యకి మాత్రమే ఇజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్/ఓటింగ్‌లో వసతిని పొందుటకు అర్హులు. కటాఫ్‌తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించినఈక్విటీ వాటా మూలధనంలో వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో సమావేశంలో భౌతిక ఓటింగ్‌కొరకు మరియు ఇ-ఓటింగ్ కొరకు సభ్యులకు ఓటింగ్ హక్కులు ఉంటాయి.
కటాఫ్ తేదినాటికి కంపెనీ యొక్క వాటాలను కొనుగోలుచేసిన మరియు నోటీసు డిస్పాచ్ తరువాత సభ్యుడిగా మారినా మరియు వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, ఇజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్/ ఓటింగ్‌చే వారి ఓటును వేయవచ్చును. తదుపరిగా, రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో ఇదివరకు నమోదుచేసిన వారు వారి ఓటును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించుకోవచ్చు. మీ ఓటు హక్కును వియోగించుటలో భాగంగా యూజర్ ఐడి/పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయానికి మీరు కంపెనీలో సంప్రదించవచ్చును.
ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ వసతి ఇజిఎం వద్ద అందుబాటులో ఉంది. సమావేశానికి హాజరు అవుతున్న, రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును ఇదివరకు ఉపయోగించనివారు సమావేశంలో వారి ఓటు హక్కును ఉపయోగించుకోవచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటునువేసిన తరువాత కూడాను ఇజిఎంలో పాల్గొనవచ్చును కానీ సమావేశంలో ఓటుకు అనుమతి ఉండదు.
ఇ-ఓటింగ్ సూచనలతోసహా ఇజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://tanvifoods.comలో మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ www.cdslindia.com నందు కూడాను అందుబాటులో ఉంటాయి.
ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఇ-ఓటింగ్ కోసం ప్రక్రియ మరియు విధానానికి సంబంధించి కంపెనీ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశపు నోటీసులో ఇవ్వబడిన ఇ-ఓటింగ్ సూచనలను రిఫర్ చేయాల్సిందిగా సభ్యులను కోరుతున్నారు. ఏవేని ప్రశ్నలు లేదా సాధకబాధకల విషయంలో, సభ్యులు వీనిరి సంప్రదించవచ్చు సిడిఎస్ఎల్, టోల్ ఫ్రీ నెంబరు 18002005533 లేదా helpdesk.evoting@india.com కు ఇమెయిల్ వ్రాయవచ్చును లేదా investors@tanvifoods.com కు ఇ-మెయిల్ వ్రాయుట ద్వారా కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్‌ను సంప్రదించండి.

For TANVI FOODS (INDIA) LIMITED
Sd/-
SRI NAGAVEER ADUSUMILLI
CHAIRMAN & MANAGING DIRECTOR
DIN: 02096695

Place: Hyderabad
Date: 20-05-2023

తాగేందుకు నీళ్లు లేవు..!

- ఎండ తీవ్రతకు అల్లాడుతున్న 'ఉపాధి' కార్మికులు
- కేంద్రం విధానంతో ఇబ్బందులు
- పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కరువు
- మౌలిక వసతులపై దృష్టి సారించని యంత్రాంగం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కాసేపు సేద తీరేందుకు నీడ.. తాగేందుకు నీళ్లు ఉండటం లేదు. పెరుగుతున్న ఎండ తీవ్రతతో కార్మికులు అల్లాడుతున్నారు. కొందరు అస్వస్థతకు గురవుతున్నారు. ఇళ్ల నుంచే తాగునీరు పట్టుకెళ్లాల్సిన దుస్థితి. అవి అయిపోతే దప్పికతో ఇబ్బందులు పడాల్సిందే. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. కార్మికులు పని చేసే ప్రాంతాలవైపు కనీసం కన్నెత్తి చూడటం లేదు. కొలతల్లో తేడాలుంటున్నాయని డబ్బుల్లో కోత విధిస్తున్న అధికారులు.. చట్టపరంగా వారికి కల్పించాల్సిన సౌకర్యాలపై మాత్రం దృష్టిసారించడం లేదు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉపాధి కార్మికులు వడదెబ్బ బారినపడుతున్నారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురైతే ప్రాథమిక వైద్యం కూడా అందని పరిస్థితి.

వేసవి కావడంతో ఉపాధిహామీలు పనులు ఊపందుకున్నాయి. మరోపక్క కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన నూతన నిబంధనల ప్రకారం ఉదయం, సాయంత్రం రెండు సార్లు కూలీల ఫొటోలు తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది. అలా అయితేనే కూలీలకు రోజువారీ పూర్తి వేతనం అందుతుంది. దీంతో కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పని ప్రదేశంలోనే ఉండాల్సి వస్తోంది. ఈ క్రమంలో తప్పనిసరిగా ఆయా ప్రదేశాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్, ప్రాథమిక చికిత్స పెట్టే తదితర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. ఈ సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేకంగా మెట్‌లకు బాధ్యతలు అప్పగించేవారు. రెండేళ్ల కిందట కొంత వరకు ఈ సౌకర్యాలు బాగానే అమలైనా.. క్రమక్రమంగా ఈ చట్టానికి కేంద్రం నిధుల్లో కోతలు విధించుకుంటూ పోతుండటంతో.. సౌకర్యాలు కుచించుకుపోతున్నాయి. పర్యవేక్షించాల్సిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం.. ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించకపోవడం మూలంగా కార్మికులు అవస్థలు పడుతున్నారు.



పని ప్రదేశంలో పనులు చేస్తున్న ఉపాధి కార్మికులు

పిట్టల్లా రాలుతున్న కార్మికులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. రాష్ట్రంలోనే జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మంచిర్యాల, కుమురంభీం, ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఈ తరుణంలో రోజువారీ పనులు చేసుకొని జీవించే పేదలకు ఉపాధిహామీ పనులే కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నాయి. ఎండ తీవ్రత ఉన్నప్పటికీ పనికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు సుమారు ఐదు నుంచి పది మంది వరకు వడదెబ్బ కారణంగా మృతిచెందారు. రెండు రోజుల కిందట ఉట్నూర్‌కు చెందిన సురేష్ ఉపాధిహామీ పనులకు వెళ్లి ఇంటికి తిరిగిరాగానే అస్వస్థతకు గురై మృతిచెందాడు. ఇప్పటికే ఆయా మండలాల్లో పలువురు మరణించిన సంఘటనలు ఉన్నాయి. ఎండలో పనిచేస్తూ అనేక మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

ఉమ్మడి జిల్లాలో జాబ్‌కార్డులు.. ఉపాధి కార్మికుల వివరాలు ఇవి

జిల్లా	జాబ్‌కార్డులు	కార్మికులు	పనిచేస్తున్న కార్మికులు
ఆదిలాబాద్	1.69 లక్షలు	3.04 లక్షలు	1.50 లక్షలు
మంచిర్యాల	1.21 లక్షలు	2.38 లక్షలు	1.10 లక్షలు
కుమురంభీం	1.20 లక్షలు	2.44 లక్షలు	1.30 లక్షలు
నిర్మల్	1.73 లక్షలు	3.34 లక్షలు	1.45 లక్షలు

నిలిచిపోయిన అదనపు భత్యం..!

ఉపాధిహామీ పనుల కోసం అవసరమైన పరికరాలను ప్రభుత్వం ఇది వరకు సరఫరా చేసింది. గడ్డపారలు, పారలు, ఇనుప తట్టలు, గొడ్డళ్లు, కొడవళ్లను సైతం అందించింది. క్రమంగా వాటి సరఫరా నిలిపివేయడంతో కూలీలే సొంతంగా ఆయా పరికరాలను సమకూర్చుకుంటున్నారు. తాగునీటి కోసం గతంలో కూలీలకు రూ.ఐదు చెల్లించేవారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లో పనిచేసే కార్మికులకు 20 శాతం అదనపు భత్యమూ చెల్లించేవారు. కానీ కేంద్రం ఇటీవల నూతన సవరణలు తీసుకొచ్చి ఈ రెండు ప్రయోజనాలను నిలిపివేసింది. దీంతో కనీస సౌకర్యాలు లేకపోవడం.. ప్రయోజనాలు దూరం కావడంతో కూలీలు సైతం పనులకు వెళ్లేందుకు అయిష్టత వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే ఉపాధి కూలీల సంఖ్య తగ్గుముఖం పట్టేందుకు కారణమవుతోంది.

ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు

ఉపాధిహామీ పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలూ కల్పించడం లేదు. ఉదయం పనులకు వెళ్తే సుమారు నాలుగు గంటలు ఎండలోనే పనిచేయాల్సి వస్తోంది. తాగునీరు, టెంట్, ప్రాథమిక చికిత్స పెట్టే కూడా ఉండటం లేదు. ఇంటి నుంచే తాగునీటిని తీసుకెళ్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి.

కేంద్రె గజానంద్, తాడిహత్నూర్



బండెనుక.. బండి

- లైన్లలో వరి ధాన్యం వాహనాలు
- ధాన్యం దిగుమతి కోసం నిరీక్షణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బండెనుక.. బండి.. అన్నట్టు రైస్ మిల్లుల వల్ల వరి ధాన్యం వాహనాలు బారులు తీరాయి. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యం దిగుమతి చేయడానికి వచ్చిన వాహనాలు రోడ్డు పక్కన లైన్లలో భారీగా వాహనాలు నిలిచి ఉన్నాయి. హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని ట్రాక్టర్లు, డిసిఎం వ్యాన్లు, టాటా ఎసి వాహనాల్లో నింపి ట్రక్ షీట్ల ఆధారంగా మిల్లులకు పంపిస్తున్నారు. పరకాల -హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి సమీపంలో ఉన్న శ్రీనివాస రైస్ మిల్లులో ధాన్యం దిగుమతిలో జాప్యం వల్ల పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచి ఉన్నాయి. వేసవిలో ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో హమాలీలు ఉదయం, సాయంత్రం వేళల్లోనే ధాన్యం బస్తాలు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో వాహన యజమానులు ధాన్యం దిగుమతి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

పర్యాటక ప్రాంతంగా తెలంగాణ

- ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా చెప్పారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా కౌన్సిలేట్ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యటక శాఖ, కొరియన్ పర్యాటక శాఖల సమన్వయంతో రెండు రోజులపాటు హైదరాబాదులోని బంజారాహిల్స్ ఎల్‌వీ ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కొరియన్ ఫిలిం ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ఎల్లప్పుడూ సంస్కృతుల సమ్మేళనం, ఈ కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించడం సాంస్కృతిక మార్పిడికి నిదర్శనమని తెలిపారు. ఆయా దేశాల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలుసుకునేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలయ్య, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి, కాన్సుల్ జనరల్ - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హిస్ ఎక్సలెన్సీ మిస్టర్ ఆరెఫ్ అలీ, యునైటెడ్ కింగ్‌డమ్ కమిషనర్ అల్తాబూర్ అల్నుయిమి, ప్రసాద్ గ్రూప్ అధినేత రమేష్ ప్రసాద్, హ్యుండాయ్ మోటార్ యి గెన్ హాన్, హైదరాబాద్‌లోని కొరియన్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ చుక్కపల్లి తదితరులు పాల్గొన్నారు.

కోటిన్నరకు చేరువలో కంటి పరీక్షలు

- 21,29,865 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ
- సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు కోటిన్నరకు దగ్గరలో ఉన్నాయి. ఈ మేరకు శనివారం సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక కోటి 49,11,072 మందికి పరీక్షలు పూర్తయినట్టు తెలిపారు. వీరిలో 21,29,865 మందికి ఉచితంగా రీడింగ్ గ్లాసెస్, ఔషధాలను పంపిణీ చేశారు. 70,09,827 మంది పురుషులకు, 78,91,704 మంది మహిళలకు కంటి పరీక్షలను చేశారు. జూన్ 15 వరకు కొనసాగనున్నట్టు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నివారించదగ్గ అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంలో భాగస్వాములు కావాలని సూచించారు.

నోట్ల రద్దుతో తగిన మూల్యం చెల్లించక తప్పదు

- మోడీకి మహేష్‌కుమార్ హెచ్చరిక

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నోట్ల రద్దు చేసినందుకు తగిన మూల్యం చెల్లించకతప్పదని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రధాని మోడీని హెచ్చరించారు.2016 పెద్ద నోట్ల రద్దు తీసుకొచ్చిన మోడీ కొన్ని వేల మంది చావుకు కారణం అయ్యారని ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆరేండ్లలో లాభపడి ఇప్పుడు రద్దు చేయడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. పార్టీ సీనియర్ నేత షబ్బీర్ రెండువేల నోట్ల రద్దును తప్పుపట్టారు.

రేపు టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం

- భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు సోమవారం టీపీసీసీ విస్తృస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే హాజరుకానున్నారు.

ఓటమిని కప్పిపుచ్చేందుకే నోట్ల రద్దు : కూనంనేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కర్ణాటకలో బిజెపి ఓటమిని కప్పిపుచ్చేందుకే నోట్ల రద్దును ప్రకటించారనీ, రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను చక్రబంధంలో బంధించే కుట్రలో భాగంగానే అకస్మాత్తుగా రూ. 2 వేల నోట్లు రద్దు నిర్ణయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. గతంలో యూపీ ఎన్నికల కంటే ముందు ఎస్‌పి ప్రభుత్వాన్ని ఎన్నికల్లో బలహీన పర్చాలనీ, మరికొన్ని కారణాలతో నాడు పెద్ద నోట్ల రద్దు నిర్ణయం చేశారని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుత నిర్ణయాన్ని ప్రకటించారని తెలిపారు. తాజాగా రూ.2 వేల రూపాయల నోట్ల రద్దు నిర్ణయం గతంలో మోడీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలకు నిదర్శనమని విమర్శించారు. ఈ నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగున్నదని పేర్కొన్నారు. కర్ణాటకలో బిజెపి ఘోర ఓటమి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే నిర్ణయాన్ని ప్రకటించారని తెలిపారు. ఎబిఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్టులపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడటాన్ని సిపిఐ రాష్ట్ర సమితి ఖండిస్తున్నదని తెలిపారు.

ఏక పక్ష చిల్లర నిర్ణయం

- రెండువేల నోటు రద్దుపై దాసోజు ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రధాని నరేంద్రమోడీ రూ.2000 నోటును రద్దు చేయడం ఏకపక్ష చిల్లర నిర్ణయమని బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఎద్దేవా చేశారు. అసంబద్ధమైన, అశాస్త్రీయమైన నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. 2016లో నల్లధనాన్ని అరికట్టడంతోపాటు ఉగ్రవాదులను నియంత్రిస్తామనే కుంటి సాకుతో నోట్ల రద్దు చేశారని తెలిపారు. కానీ అది విధ్వంసం సృష్టించి 100 మందికి పైగా మరణాలకు కూడా కారణమైందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అప్పుడు మిస్టీరియస్‌గా రూ.1000 నోటు స్థానంలో రూ.2000 నోటును ప్రవేశపెట్టారని తెలిపారు. ఆరున్నర ఏండ్ల తర్వాత, రూ. 2000 నోటును ఎందుకు ఉపసంహరించుకుంటున్నారని ప్రశ్నించారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోళన

- నెల రోజులు దాటినా తూకం వేయడం లేదని ఆవేదన
- రాస్తారోకో.. వంటావార్పు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నెల రోజులు దాటినా ధాన్యం తూకం వేయకపోవడం.. కాంటా వేసినా పంటను తరలించడానికి లారీలు రాకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శనివారం ఆందోళనలు చేశారు. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపురం గ్రామానికి చెందిన 200 మంది రైతులు మండుటెండలో పెద్దలింగాపూర్-ఇల్లంతకుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి వంటావార్పు చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుల వెంకట్ వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. నెల రోజులుగా ధాన్యం తూకం వేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలింగాపూర్‌లో ప్రతి సీజన్లో 25 వేల నుంచి 35 వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చినా నిర్వాహకులు ఏర్పాట్లు సరిగా చేయడం లేదన్నారు. లారీ డ్రైవర్లు బస్తాకు రూ.2 చొప్పున వసూలు చేస్తున్నారని వాపోయారు. బస్తాకు 43 కిలోలే తూకం వేస్తున్నారని, తరుగు ఎక్కువగా తీసుకున్నారని చెప్పారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు కూడా రోజుల తరబడి కేంద్రాల్లో ఉండటం వల్ల మిల్లుకు పోయాక తరుగు ఎక్కువ ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్లలో తాలు పేరుతో, చిన్నగా ఉన్నాయంటూ బి.గ్రేడ్‌గా పరిగణిస్తున్నారని చెప్పారు. ఏఎస్ఐ మోతీరాం తన సిబ్బందితో వచ్చి ప్రయాణికులకు దారి ఇవ్వాలని రైతులకు నచ్చజెప్పినా ససేమిరా అన్నారు. దీంతో ఏఎస్ఐ తహసీల్దార్‌కు, డీఎంకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా వారు రైతులతో మాట్లాడి ప్రతిరోజూ 3, 4లారీలను పంపిస్తామని హామీ ఇచ్చారు.

పాల్వంచ- ములకలపల్లి రహదారిపై రైతుల రాస్తారోకో

కొన్ని రోజులుగా కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ములకలపల్లి మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ - ములకలపల్లి రహదారిపై మార్కెట్ యార్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి కోతలు కోసి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు భయాందోళనలో ఉన్నారన్నారు. ఇప్పటికే కురిసిన వర్షానికి ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని తెలిపారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరుగు పేరుతో మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా అధికారి డీసీఓ ఎన్.వెంకటేశ్వర్లు రైతుల వద్దకు చేరుకొని మొత్తం ధాన్యాన్ని వారం రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, ఊకంటి రాంబాబు, నిమ్మల మధు, చనగాని వినోద్, పశువుల సూర్య, ముదిగొండ ప్రశాంత్, గంప చంద్రబాబు, వాసం వెంకటేశ్వర్లు, తోటకూర మురళి, వనమా సత్యం, కె.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- మంత్రి సత్యవతి రాథోడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనీ, అందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలంటూ గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. తొమ్మిదేండ్ల అభివృద్ధిపై వీడియోలు సిద్ధం చేయాలని ఆమె ఈ సందర్భంగా ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుంచి 23వరకు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. తొమ్మిదేండ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తుచేయాలని తెలిపారు. తండాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల వికాసం, సిఎం ఎస్‌టి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీమ్ వంటి అనేక పథకాల ద్వారా గిరిజనులు లబ్ధిపొందారని తెలిపారు. గర్భిణులకు, చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారం, ఇతర సౌకర్యాలను వీడియోలు, డాక్యుమెంటరీల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. తొమ్మిదేండ్లకు ముందు గిరిజనుల పరిస్థితి,ప్రస్తుత పరిస్థితిని వారికి వివరించాలన్నారు. సమీక్షా సమావేశంలో ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జీసీసీ చైర్మన్ రామావత్ వాల్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హెూలీ కేరి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ రాజీవ్ సాగర్, బీసీ గురుకులం కార్యదర్శి మల్లయ్య బట్టు, ట్రైకార్ జీఎం శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు భవనాల శాఖతో అద్భుతాలు

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆర్ అండ్ బీ శాఖ సాధించిన విజయాలు, పురోగతిపై రూపొందిస్తున్న డాక్యుమెంటరీపై శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆర్ అండ్ బీ కార్యదర్శి కె. శ్రీనివాసరాజు, ఈఎన్సీలు ఐ. గణపతిరెడ్డి, రవీందర్‌రావు, సి.ఈసతీష్, మధుసూదన్ రెడ్డి, డి.సి దివాకర్, పలువురు అధికారులు, డాక్యుమెంటరీ రూపొందించే సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ఎంతో దూరదృష్టితో, భవిష్యత్ తరాలకు మేలు జరిగేలా రోడ్లు భవనాలు శాఖ ద్వారా ఎన్నో అద్భుత కట్టడాలు నిర్మించారని అన్నారు. అందులో భాగంగా ఆర్ అండ్ బీ శాఖ అధ్వర్యంలో రాష్ట్రంలో నిర్మాణమైన భవనాలు, రోడ్లు, బ్రిడ్జిలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రతిష్టాత్మకం అయ్యాయని చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం ఆర్ అండ్ బీ పరిధిలో 30లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే నిర్మాణాలు ఉన్నాయనీ, ఈ తొమ్మిది ఏండ్ల కాలంలో కొత్తగా కోటి చదరపు అడుగుల భవనాల సముదాయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

దేశంలోనే ఎక్కడ లేని విధంగా రూ. 139 కోట్ల నిధులతో 100 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు, పరిపాలన వికేంద్రీకరణ లో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన జిల్లాలు ఏర్పాటు చేసుకొని అన్ని జిల్లాల్లో దేశమే అబ్బుర పడేలా 1650 కోట్లతో జిల్లా సమీకృత కార్యాలయ భవనాలు నిర్మించామని తెలిపారు. తెలంగాణ ప్రజలు గర్వించేలా సకల హంగులతో రాష్ట్ర రాజధానిలో రూ. 617 కోట్లతో సచివాలయ భవనం నిర్మించుకున్నామన్నారు. అదే విధంగా హైదరాబాద్‌లో రూ. 585 కోట్ల తో 20 అంతస్తుల పోలీస్ కమిషనరేట్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని నిర్మించామని తెలిపారు. రూ. 146.50 కోట్లతో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల ప్రపంచంలోనే ఎత్తయిన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు రూ.177 కోట్లతో లుంబినీ పార్క్ సమీపంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలు నిత్యం స్మరించుకునేలా అమరవీరుల స్మారక చిహ్నం నిర్మించామని తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో రూ. 30 కోట్లతో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్, మైనార్టీ అనాథ చిన్నారుల కోసం హైదరాబాద్ నాంపల్లిలో రూ. 39 కోట్ల వ్యయంతో అనీస్ - ఉల్ - గుర్బా నిర్మించామని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు గత 60 ఏండ్లల్లో నిర్మించిన వాటికంటే ఈ తొమ్మిది ఏండ్లల్లో రెట్టింపు అయ్యాయని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, రాజధాని నాలుగు లైన్ల రోడ్డు ప్రణాళిక ప్రకారం రికార్డు సమయంలో రోడ్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా డబుల్ బెడ్రూం ఇండ్లు 100 శాతం ప్రభుత్వ సబ్సిడీతో పూర్తి ఉచితంగా అందజేస్తున్నామన్నారు. 30 ఏండ్లుగా పేదలకు గృహ నిర్మాణం కోసం ఎంత ఖర్చు చేశారో, అంతే ఖర్చు కేవలం తొమ్మిది ఏండ్లల్లో చేశామనీ, అంతేగాక రూ.1000 అదనంగానే ఖర్చు చేశామని అన్నారు.

ఐకెపి విఓఎ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఐకెపి విఓఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) కోరింది. 34 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె డిమాండ్ల పరిష్కరించేందుకు జోక్యం చేసుకోవాలంటూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు విజ్ఞప్తి చేసింది. శనివారం ఈమేరకు యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ. రమ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. రాజ్‌కుమార్, ఎం. నగేష్, ఆఫీస్ బేరర్లు సి. సుమలత, వి. వెంకటయ్య, కె. శరత్ కుమార్, సభ్యులు రాములు, కుమార్‌తోపాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. వెంకటేష్ తదితరుల బృందం మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఐకెపి విఓఎల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. మరోసారి చర్చలు జరిపేందుకు మంత్రి సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామ స్థాయిలో 17,606 మంది విఓలు (గ్రామ సంఘాల సహాయకులు) పని చేస్తున్నారని పేర్కొన్నారు. 19 ఏండ్ల నుంచి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు వారికి అవగాహన కల్పిస్తూ... చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే విధంగా రుణాలు ఇప్పించి, తిరిగి సక్రమంగా రుణాలు చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తకంలో పొందుపరచడం, సమావేశాలు నిర్వహించడం తదితర పనులు చేస్తారని పేర్కొన్నారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంత కష్టపడుతున్నప్పటికీ విఓఎలకు సెర్ప్ నుంచి రూ.3,900 గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఓఎలతో కొత్త, కొత్త సర్వేలు చేయిస్తూ పని భారం పెంచుతున్నారని తెలిపారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ పనికి తగిన గుర్తింపుగానీ, వేతనంగానీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రోజురోజుకు పని భారం పెంచుతూ పని భద్రత కల్పించకుండా ఐకేపీ వీవోలేలను ప్రభుత్వం విస్మరిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు.

మరణించిన వారి పేర్లతో పింఛన్లు స్వాహా

- రూ.2,86,176 లక్షలు దుర్వినియోగం
- విచారణలో వెలుగులోకి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అర్హులైన నిరుపేద వృద్ధులు, వికలాంగులకు ఆసరాగా ఉండేలా ప్రభుత్వం ప్రతినెలా అందిస్తున్న ఆసరా పింఛన్లను కొందరు అక్రమంగా స్వాహ చేస్తున్నారు. వికలాంగులకు నెలకు 3016 రూపాయలు, మిగతా వారికి నెలకు 2016 రూపాయల చొప్పున ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తుంది. పంపిణీ ప్రక్రియ తపాలా శాఖకు అప్పగించగా సిబ్బంది గ్రామాల్లో డబ్బులను అందిస్తున్నారు. కాగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో మరణించిన వారి పేరుతోనూ పింఛన్లు సంవత్సరాల తరబడి తీసుకుంటున్నట్టు అధికారుల విచారణలో తేలింది. ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి..

గున్నేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు శివారు గిరిజన తండాలున్నాయి. జనాభా 2130 కాగా, సుమారు 1500 మంది ఓటర్లు ఉన్నారు. ఆసరా పథకం ద్వారా నెలకు 308 మందికి పింఛన్లు అందుతున్నాయి. వీరిలో వృద్ధాప్య 144, వితంతు 112, దివ్యాంగులు 28, కల్లుగీత కార్మికులు 11, చేనేత 1, ఒంటరి మహిళలు 12 మంది ఉన్నారు. వేలిముద్రలు పడని వారికి పంచాయతీ కార్యదర్శి వేలిముద్రల ద్వారా పింఛను డబ్బులు తీసుకునే అవకాశం కల్పించారు. వీరిలో రెండేండ్ల నుంచి సుమారు 28 మంది వివిధ కారణాలతో మృతిచెందారు. గ్రామంలో మృతిచెందిన వారి పేర్లను పంచాయతీ మరణ ధృవీకరణ రిజిస్టర్‌లో నమోదు చేయాలి. పింఛన్ లబ్దిదారులు మృతిచెందితే వారి పేర్లను తొలగించాల్సి ఉన్నప్పటికీ అలాంటివేమీ చేపట్టలేదు. వీరిలో కొందరి పేరిట వస్తున్న పింఛన్లు స్వాహా అవుతున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణంలో శనివారం విచారణ చేపట్టారు. గున్నేపల్లి గ్రామానికి కేటాయించిన బయోమెట్రిక్ యంత్రాల సహాయంతో 13 మంది పేర్లతో రూ.2,86,176 లక్షలకు పైగా సొమ్ము



దుర్వినియోగమైనట్టు మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా విచారణలో తేలింది. ఇంకా 15 మంది చనిపోయిన వారి ఆధార్ కార్డు, మరణించిన తేదీ, పెన్షన్ ఐడి నెంబర్ అందుబాటులో లేని కారణం చేత విచారణ పూర్తి కాలేదని అధికారులు తెలిపారు. 15 మంది మరణించిన వారి పూర్తి సమాచారంతో నివేదిక తయారు చేసి కలెక్టర్‌కి ఇవ్వనున్నట్టు పంచాయతీ అధికారి తెలిపారు. ఈ విచారణ సమయంలో సర్పంచ్ గండి వెంకట్ నారాయణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

సత్యపాల్ తులికి నివాళి : జి రఘుపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సాయుధ పోరాటానికి తన వంతు సాయాన్ని అందించిన సత్యపాల్ తులికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్‌వీకె) బృందం శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సత్యపాల ^తో సన్నిహితంగా మెలిగిన ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ సభ్యులు జి. రఘుపాల్ మాట్లాడుతూ.. డాక్టర్ తులి 1976 మే 20న హైదరాబాదులో మరణించారని తెలిపారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి పి.సి. జోషితో లెటర్ తీసుకొని వచ్చిన తులి.. అజ్ఞాతంలో గొర్లకాపరి వేషంలో ఉన్న సుందరయ్యను యాదగిరి గుట్ట సమీపంలో కలిసి ఆయన సలహామేరకు హైదరాబాదులో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఉదయం పూట క్లినిక్ నడుపుతూ రాత్రివేళల్లో రహస్యంగా వెళ్లి సాయుధ పోరాట యోధులకు వైద్యం చేసేవారని తెలిపారు. క్లినిక్‌లో కూడా పైసా, రెండు పైసలకు వచ్చే మందులు రాసేవారన్నారు. దీంతో ఆయనకు ఏక్ పైసా దో పైసా డాక్టర్ గా పేరు స్థిరపడిందని వివరించారు. కమ్యూనిస్టు పార్టీ పెద్ద నాయకులే కాదు.. కాంగ్రెస్‌కు చెందిన నాయకులు కూడా వచ్చి వైద్యం చేయించుకునేవారని తెలిపారు. కండరాల జబ్బుతో సతమతమయినప్పటికీ చివరి దాకా ప్రజలకు వైద్యం అందించారన్నారు. నిలోఫర్ ఆస్పత్రి సూపరిండెంట్‌గా పని చేసిన డాక్టర్ శ్యామలాంబ ఆయన శిష్యురాలని తెలిపారు. ఎంతో మంది ఆర్‌ఎంపిలు ఆయన దగ్గర శిక్షణ కోసం వచ్చేవారన్నారు. పూర్తి అంకితభావంతో పంజాబ్ నుండి హైదరాబాదుకు వైద్యుడిగా దాదాపు మూడు దశాబ్దాలు ప్రజలకు తన సేవలందించారని గుర్తుచేశారు. డాక్టర్ తులి వైద్యరంగంలో ఉన్న వారందరికీ ఆదర్శ ప్రాయుడని చెప్పారు. సమావేశానికి ఎస్‌విఏకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయ కుమార్ అధ్యక్షత వహించారు. వైద్యరంగంలో డాక్టర్ తులి నెలకొల్పిన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతోనే ఆయన పేర హైదరాబాద్‌లోని ఎస్‌వీకే దగ్గర మొదటి జనరిక్ మందుల షాపును ప్రారంభించామని చెప్పారు. క్రమంగా తెలంగాణలో జనరిక్ షాపులను ఎస్‌వీకే విస్తరిస్తోందని తెలిపారు. సిబ్బందితో పాటు కమిటీ సభ్యులు జి. బుచ్చిరెడ్డి ఎన్. సోమయ్య, భూపతి వెంకటేశ్వర్లు సమావేశంలో పాల్గొన్నారు.